నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జూన్ 11: నగరంలోని 11కేవీ వెంకటేశ్వర ఫీడర్‌లో కొత్త లైన్, డీటీఆర్ పనులు చేపడుతున్నందున బుధవారం ఉదయం 9నుంచి 10.30గంటల వరకు సాధన స్కూల్ ఏరియా, బీజేపీ ఆఫీస్ ప్రాంతం, జ్యోతి నగర్‌లో కొంత ప్రాంతం, వేంకటేశ్వర గుడి, ఉదయం 10.45నుంచి మధ్యాహ్నం 12.15గంటల వరకు రెడ్డి ఫంక్షన్ హాల్ వెనుక ప్రాంతం, వర లక్ష్మీ నగర్, సీతారాంపూర్‌లో కొంత ప్రాంతానికి, మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు రాజ థియేటర్, శ్రీదేవి హాస్పిటల్ ఏరియా, మంచిర్యాల ఎక్స్ రోడ్డు, భూంరెడ్డి హాస్పిటల్ రోడ్డు ప్రాంతాలకు విద్యుత్ సర ఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ సాయినేని నరేందర్ పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు చేపడుతున్నందున ఉదయం 8నుంచి 11గంటల వరకు తీగల గుట్టపల్లె, రెవెన్యూ కాలనీ, ఆర్టీసీ కాలనీ, చంద్రపురి కాలనీ, కేఆర్ కాలనీ, వడ్ల కాలనీ, హ్యాపీ హోమ్స్, ఆరెపల్లి దుబ్బలు, నగునూరు గ్రామానికి విద్యుత్ సరఫరా ఉండదని కరీంనగర్ రూరల్ ఏడీఈ కే రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

'న్యూమాటిక్ ప్లాంటర్'పై అవగాహన

పత్తి విత్తే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రామడుగు (చొప్పదండి) జూన్ 11: రామడుగు మండలం వెదిర గ్రామంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తలు, వ్యవసాయ పరి శోధనా స్థానం కరీంనగర్ ఆధ్వర్యంలో న్యూమాటిక్ ప్లాంటర్ యంత్రం ద్వారా పత్తి విత్తే విధానంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ పద్ధతిలో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎకరాకు 5-6 ప్యాకెట్ల విత్తనాలు సరిపోతా యని, చల్కా, ఇసుక భూముల్లో వర్షాధార సాగుకు ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త మంజులత, వెంకటేశ్వర్ రావు, శాస్త్రవేత్తలు మధుకర్, మదన్ మోహన్, విజయ్, అంజనీ, వ్యవసాయ విస్తరణాధికారులు సంపత్, రమేశ్, సంపత్, రాజేశ్, వేద కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

'కొత్త దారి' పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, జూన్ 11 : జిల్లాకు చెందిన కవి పీజీ హెచ్ఎం మాస్టర్ పుప్పాల కృష్ణగోపాల్ రాసిన 'కొత్త దారి' పుస్తకాన్ని మంగళవారం ఉత్తర కాశీలోని కాశీ విశ్వనాథ మందిరంలో పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ రఘు పుస్తక సమీక్ష చేశారు. పుస్తకానికి శ్యాంప్రసాద్ లాల్ ముందు మాట రాయగా, కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వాసులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో చిట్టీల వ్యాపారి పరారీ?

హుజూరాబాద్ రూరల్, జూన్ 11: హుజూరాబాద్ పట్టణానికి చెందిన ఓ చిట్టీల వ్యాపారి పరారీ అయినట్లు సమాచారం. సదరు వ్యాపారి కొన్నేండ్లుగా హుజూరాబాద్ పట్టణంలో చిట్టీలు నిర్వహిస్తుండడంతో పాటు గిరిగిరి వ్యాపారం చేస్తుండే వాడు. రెండు రోజులుగా అతడు కనబడకపోవడంతో చిట్టీలు వేసిన వారు ఆందోళనకు గురవుతున్నారు. సదరు వ్యాపారి రూ.2 కోట్ల పైగ డబ్బుతో వెళ్లిపోయినట్లు సమాచారం. సదరు వ్యాపారి బాధితులు హుజూరాబాద్ హైస్కూల్ గ్రౌండ్‌లో మంగళవారం రాత్రి సమావేశం ఏర్పాటు చేసుకోవడంతో ఈ విషయం బయటపడడం కొసమెరుపు.

'చిహ్నంలో అంబేద్కర్ ఉండాలి'

తిమ్మాపూర్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిమ్మాపూర్ రూరల్/ వీణవంక, జూన్11: రాష్ట్ర చిహ్నంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని చేర్చాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం తిమ్మాపూర్, వీణవంక మండ లాల్లో తహసీల్దార్లు కనకయ్య, లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేద్క ర్‌తో పాటు తెలంగాణ చారిత్రక కట్టడాలు, దేశ మహనీయులతో కూడిన చిహ్నాన్ని తాము రూపొందించామని, దానిని అమలు చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేశ్, నాయకులు ఆరెల్లి బాబు, కవ్వంపల్లి నర్సయ్య, సురేశ్, నవీన్, వీణవంకలో డీఎస్పీ మండల నాయ కులు సదానందం, రాజేశ్, రాజు, రవికిరణ్, రాకేశ్, రాజేంద్రప్రసాద్, కిశోర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

తిమ్మాపూర్, జూన్11: మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ప్రియ డెయిరీలో కరీంనగర్‌లోని సన్‌షైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ అపూర్వ సిబ్బందికి పరీక్షలు చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. డెయిరీ డీజీఎం శ్రీనివాస్‌రావు, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ రైస్ పట్టివేత

సైదాపూర్, జూన్ 11: శివరాంపల్లి గ్రామంలో మంగళవారం పది క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో బియ్యాన్ని తరలిస్తున్న చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంట వెంకటేశ్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు.

నగర వాసులకు సురక్షిత తాగునీరు

ఫిల్టర్‌బెడ్‌లో మంచినీటి శుద్ధీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

- వర్షాకాలంలో దృష్ట్యా నీటి శుద్ధీకరణలో మరిన్ని జాగ్రత్తలు
- 24 గంటల పాటు సరఫరాకు ప్రయత్నాలు
- మేయర్ సునీల్‌రావు
- ఎల్ఎండీ ఫిల్టర్‌బెడ్‌లో నీటిశుద్ధి ప్రక్రియ పరిశీలన

కార్పొరేషన్, జూన్ 11: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందిస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. మంగళవారం డ్యాం సమీపంలోని ఫిల్టర్ బెడ్‌ను ఆయన సందర్శించారు. 84 ఎంఎల్‌డీ ఫిల్టర్‌బె డ్‌లో నీటిశుద్ధి ప్రక్రియను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ, వర్షకాలంలో కొత్త నీరు వస్తుందని, నీటి శుద్ధీకరణలో మరిన్ని జాగ్రత్తలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. నగరంలో ఎక్కడ కూడా నీటి సరఫరాలో అంతరాయం కలుగ కుండా స్టాండ్ బై మోటర్లు, జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. దేశంలోనే ప్రతిరోజూ మంచినీటి సరఫరా చేస్తున్న నగరం కరీంనగర్ మాత్రమేనని పేర్కొ న్నారు. వర్షకాలంలో డ్యాంలోకి ఎనిమిది టీఎంసీల నీరు వచ్చిన వెంటనే ప్రతిరోజూ మంచినీటి సరఫరా ప్రారంభిస్తామన్నారు. నీటి శుద్ధీకరణలో 2 పీపీఎం పాటిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ల్యాబ్‌లో నీటి నాణ్యతను పరిశీలిస్తున్నామని చెప్పారు. విద్యుత్ సమ స్యలు వచ్చినా నీటి శుద్ధీకరణలో సమస్యలు రాకుండా జనరేటర్లు, స్టాండ్ బై మోటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వర్షకాలంలో కూడా ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొత్త నీరు వచ్చినప్పుడు శుద్ధీకరణలో మార్పులు చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. నగర ప్రజలకు రాబోయే రోజుల్లో 24 గంటల పాటు మంచినీటి సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని, అతి త్వరలోనే 24 గంటల మంచినీటి సరఫరాను ప్రారంభిస్తామని వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో దశల వారీగా నగరవ్యాప్తంగా నిరంతర నీటి సరఫరా చేస్తామని చెప్పారు. ప్రపంచంలో అభి వృద్ధి చెందిన దేశాల్లోనే ఈ కార్యక్రమం ఉందని, అభి వృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రంలోనూ ఉండాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామ న్నారు. 24 గంటల నీటి సరఫరా కోసం బూస్టర్ పంపుల వద్ద కెపాసిటీని పెంచుకోవడంతో పాటు అద నంగా 10 ఎంఎల్‌డీ ఫిల్టర్‌బెడ్‌ను కూడా నిర్మిస్తున్నామ న్నారు. రూ.147 కోట్లతో శివారు కాలనీల్లో కూడా రోజూ మంచినీటి సరఫరా కోసం పనులు చేపడుతున్నా మని తెలిపారు. మంచినీటి విషయంలో ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్ ఐలేందర్, ఫిల్టర్‌బెడ్ ఇన్‌చార్జి అజయ్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రికెట్ టోర్నీ విజేత బావుపేట

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

కొత్తపల్లి, జూన్ 11 : కరీంనగర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డ వేణి మధు ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నీ 10 రోజులుగా ఆసీఫ్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహి స్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో 22 క్రికెట్ జట్లు పాల్గొనగా ఫైనల్స్‌కు బావుపేట, చింత కుంట జట్లు చేరాయి. మంగళవారం నిర్వ హించిన ఫైనల్ పోరులో బావుపేట జట్టు గెలుపొందగా, చింతకుంట జట్టు రన్నర ప్‌గా నిలిచింది. ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహు మతులను ప్రదానం చేశారు. విజేతగా నిలి చిన జట్టుకు ట్రోఫీతోపాటు రూ. 15 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ 8వేల నగదు పారితో షికంగా అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, స్నేహభావం పెంపొందేందుకు ఇలాంటి క్రికెట్ టోర్నీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పోటీలు నిర్వ హించిన ఏఎంసీ మాజీ చైర్మన్‌ను అభినం దించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సాబీర్ పాషా, మాజీ సర్పంచ్ కడారి శాంతాశ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పెంచాల శ్రీలతాతిరుపతి, ఎంపీటీసీ పెంచాల ఆంజనేయులు, నాయ కులు మామిడాల రాంగోపాల్, భూస కరు ణాకర్, బోలుసాని ఆంజనేయులు, జుట్టు దేవేందర్, సోమినేని శ్రీధర్, జుట్టు మధు, కుమార్, మల్లారెడ్డి, నర్సితో పాటు గ్రామ స్తులు పాల్గొన్నారు.

రేణుకాదేవి కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి

శంకరపట్నం, జూన్ 11: కేశవపట్నం గ్రామంలో రేణుకా ఎల్లమ్మ జాత రలో భాగంగా మంగళవారం నిర్వహించిన రేణుకాదేవి-జమదగ్ని కల్యా ణానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఆయ నకు పూజారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ కుల సంఘం పెద్దలు, తది తరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడాలి

శంకరపట్నం, జూన్ 11: మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పోరాడాలని తెలుగు యువత మండలాధ్యక్షుడు బైరి తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో ఎంతో మంది పేద విద్యార్థులు టెన్త్ తర్వాత పైచదువులకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండల పరిధిలో ఉన్న అతి పెద్ద గొలుసు కట్టు ప్రాజెక్టు అయిన కల్వల నేడు చుక్క నీరు లేక వట్టి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా విషయాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ మీద ఒత్తిడి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

డీఈవోకు పీఆర్టీయూ వినతి

కమాన్‌చౌరస్తా, జూన్ 11: ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రి యను పారదర్శకంగా నిర్వహించాలని పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి జిల్లా విద్యాధికారి జనార్దన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి బది లీలు, పదోన్నతుల షెడ్యూల్‌కు సంబంధించి వచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వ హించాలని కోరినట్లు వివరించారు.

చిగురుమామిడి: సుందరగిరి బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

మానకొండూర్‌రూరల్: వెల్దిలో..

కొనసాగుతున్న 'బడి బాట'

మానకొండూర్‌రూరల్, జూన్ 11: ప్రభుత్వ పాఠ శాలల్లో నమోదు పెంచడమే లక్ష్యంగా చేపట్టిన ప్రాఫె సర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతు న్నది. ఇందులో భాగంగా మంగళవారం మానకొం డూర్ మండలం వెల్ది గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, సాధి స్తున్న ఫలితాలు వివరించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, జూన్ 11: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్య క్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. ఇంటింటికీ వెళ్లి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని, భోజనపల్లి సత్యనారాయణ, కోల రామచంద్రా రెడ్డి, దుబ్బాక బాల్ రెడ్డి, కిషన్ నాయక్, బొడ్డు తిరుపతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కళల ప్రదర్శన దినోత్సవం

తాము రూపొందించిన కళాకృతులను ప్రదర్శిస్తున్న టీటీసీ శిక్షణ పొందిన అభ్యర్థులు

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, జూన్ 11 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ధన్‌గర్‌వాడీ ఉన్నత పాఠశాలలో టీచర్ ట్రైనింగ్ కోర్స్(డ్రాయింగ్, టైలరింగ్, మ్యూజిక్) శిక్షణ ఈ నెల 13తో ముగియనుండగా, మంగళవారం కళల ప్రదర్శన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఈవో జనార్దన్ రావు ప్రారంభించి మాట్లాడారు. కళా ప్రదర్శనలు విద్యార్థిలో నిబిడీకృతమైన కళల్ని వెలికి తీయడానికి వేదికలుగా నిలుస్తాయన్నారు. తమ నైపుణ్యాన్ని వస్తు, పెయింటింగ్, గానకళా రూపాల్లో ప్రదర్శించడం అద్భుతంగా ఉందని చెప్పారు. ఈ శిక్షణ అనంతరం వచ్చే సర్టిఫికెట్లను ఉపయోగించుకొని జీవితంలో స్థిర పడాలని, ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో టీటీసీ శిక్షణ కోఆర్డినేటర్ జీ ప్రమోద, జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఫర్ ఎగ్జామినేషన్స్ నరసింహస్వామి, ఏనుగు ప్రభాక ర్‌రావు పాల్గొన్నారు.

రేలింగ్.. 'డేంజర్'

అలుగునూర్ - హైదరాబాద్ మార్గంలో దెబ్బతిని ప్రమాదకరంగా మారిన రేలింగ్

తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే రాజీవ్ రహదారి వెంబడి సర్వీస్ రోడ్ పక్కన గ్రామస్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన రేలింగ్ ప్రమాదకరంగా మారింది. రాత్రి పూట లారీలు, పలు వాహనాలు అదుపు తప్పి ఢీకొనడంతో పలు చోట్ల శిథిలమైంది. పలు చోట్ల ఇనుప చువ్వలు రోడ్డు పైకి చొచ్చుకురాగా, పెను ప్రమాదం జరుగకముందే హెచ్‌కేఆర్ టోల్‌ప్లాజా యాజమాన్యం, కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహన దారులు డిమాండ్ చేస్తున్నారు.

- తిమ్మాపూర్, జూన్ 11

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (''బంగారు రుణ సౌకర్యం'') తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/ హామీదారులను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ:**22 జూన్ 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర. సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల సి2387 టిజి	XXXXXXXXXX3060	కుందనగిరి నిఖిల్ కుమార్	49388.63	15-మార్చి-24	13.5	12.2
2	సిరిసిల్ల KRN టిజి	XXXXXXXXXX0786	సిరిసిల్ల KRN టిజి	49319	15-మార్చి-24	13.5	11.8
3	పెద్దపల్లి	XXXXXXXXXX1167	యెల్లంకి ఆకాష్	132690	04-మే-24	32.9	31.3
4	రామగుండం	XXXXXXXXXX7779	పిన్నోజు వంశీ	56978	04-మే-24	13.4	13.1
5	కరీంనగర్	XXXXXXXXXX7084	కూకట్ల మహేష్	91306	04-మే-24	22.7	22.2

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధికారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య (సమయం) నిర్వహించబడును.

సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తెలంగాణచౌక్, జూన్ 11: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఇచ్చిన హామీ లను నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని సంఘం కార్యాలయం (ముకుందలాల్ మిశ్రా భవనం)లో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా బ్యాంకుల ద్వారా రైతులకు పెట్టుబడికి రుణాలు అందించాలన్నారు. పంట రుణ మాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతులకు సకాలంలో రుణాలను అందించాలనే డిమాండ్‌తో ఈ నెల 12,13 తేదీల్లో బ్యాంకుల ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమా వేశంలో సంఘం రాష్ట్ర నాయకుడు మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా నాయకుడు సంపత్‌రావు, నాయకులు తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో అపార ఉపాధి అవకాశాలు

మాట్లాడుతున్న 'కిట్స్' డైరెక్టర్ శంకర్

హుజూరాబాద్ రూరల్, జూన్ 11: ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో అపార ఉపాధి అవకా శాలు ఉన్నాయని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ తెలిపారు. సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఈఈఈ విభాగంలో చివరి సంవత్సరం విద్యార్థులకు జూని యర్ విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సంద ర్భంగా హాజరైన శంకర్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఉన్నత చదువుల కోసం వెళ్లేవారు ఎంతో శ్రద్ధతో చదవాలని, పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఈశ్వరయ్య, కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వీ రాజేశ్వరరావు, ఈఈఈ విభాగాధి పతి డాక్టర్ యోగేశ్ పుడలిక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డీ వేణుగోపాల్, కళాశాల అకాడమిక్ ఇన్‌చార్జి డాక్టర్ జీ మల్లయ్య, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎంవీ సతీశ్ కుమార్, కార్యక్రమ సమన్వయకర్త, అధ్యాప కుడు రాకేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎన్జీవో నాయకుల ఆర్థిక సాయం



నరేశ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి

కొత్తపల్లి, జూన్ 11 : రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఓ చానల్ రిపోర్టర్‌కు టీఎన్జీవో నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీని వాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నరేశ్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి చికిత్స కోసం రూ.10వేలు అందించారు. అలాగే నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో టీఎన్జీవోస్ పట్టణ అధ్యక్షులు సర్దార్ హర్మీందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భర ద్వాజ్, టీఎన్జీవో నాయకులున్నారు. నరేశ్‌కు ఆర్థిక సాయం అందించాలనుకొనే దాతలు ఫోన్ పే నంబర్‌కు 9000150001 పంపించాలన్నారు.

'ధరణి' సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణచౌక్, జూన్11: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ధరణి పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ప్రెస్ భవనంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ధరణి సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించినా ఇంకా లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. ఈ నెల 17లోగా ధరణి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం అధికారులకు డెడ్ లైన్ విధించినట్లు తెలిపారు. గడువులోగా వాటిని పరిష్కరించకుంటే రైతులు తిరుగబడుతారని హెచ్చరించారు. సమావేశంలో చంద్రయ్య, బాపురెడ్డి, రవీందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

సర్వేను అంగన్‌వాడీ ట